ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 08 ఫిబ్రవరి , 2026 | పేజీలు : 05




ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే : పల్లా వెంకట్‌రెడ్డి

# వడ్డేపల్లి పల్లె దవాఖానకు మోక్షం ఎప్పుడో?

## రాజకీయ విభేదాల మధ్య ఆగిపోయిన ఆరోగ్య కేంద్ర నిర్మాణం

**ప్రజాపక్షం/నాంపల్లి :** గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 2023/24 పంచాయతీరాజ్ నిధుల నుంచి రూ.16 లక్షలు మంజూరు చేసినప్పటికీ,వడ్డేపల్లి గ్రామంలో పల్లె దవాఖాన నిర్మాణం ఇప్పటికీ మొదలుకాకపోవడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. పావనంపల్లి,తుంగ పాడు,టిపి గౌరారం,లక్ష్మణపురం, ఎస్‌డబ్ల్యూ లింగోటం,వడ్డేపల్లి గ్రామాలకు కలిపి వడ్డేపల్లి గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మించాలని నిర్ణయించారు. ఈమేరకు వైద్య అధికారులు గ్రామానికి వచ్చి మూడునాలుగు చోట్ల స్థలాలను పరిశీలించి,ఈదమ్మ దేవాలయం సమీపంలోని స్థలాన్ని అనుకూలమని సూచించారు.అయితే అప్పటి గ్రామపంచాయతీ పాలక వర్గం,స్థానిక రాజకీయ విభేదాల కారణంగా పల్లె దవాఖాన నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లలేకపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుదీరిన అనంతరం అధికారుల సూచన మేరకు గ్రామసభ నిర్వహించి, ప్రజల అభిప్రాయం తీసుకుని ఈదమ్మ గుడి వద్ద స్థలాన్ని పరిశీలించారు.అక్కడ ఉన్న కంపచెట్లను జెసీబీ సహాయంతో తొలగించి,పల్లె దవాఖానకు అవసరమైనంత స్థలాన్ని సిద్ధం చేశారు.గ్రామ సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు, ఉప సర్పంచ్ యాదయ్య,వార్డు సభ్యులు కలిసి భూమి సర్వేయర్లతో మాట్లాడి ల్యాండ్ ఎస్టిమేషన్ సిద్ధం చేయించి పంచాయతీరాజ్ అధికారులకు పంపించారు. అయినప్పటికీ గ్రామంలో ఉన్న ఇరువర్గాల రాజకీయ పంతాల వల్ల ఘర్షణలు కొనసాగుతుండటంతో,ప్రజలకు అందాల్సిన కీలకమైన వైద్య సేవలు నిలిచిపోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈపరిస్థితుల్లో పల్లె దవాఖాన నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుందో తెలియక గ్రామ ప్రజలు సందిగ్ధంలో పడ్డారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పల్లె దవాఖాన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



**పల్లె దవాఖాన నిర్మాణానికి అనుకూలం: తహసీల్దార్ దేవసింగ్**

వడ్డేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పల్లె దవాఖాన నిర్మాణ విషయంలో గ్రామంలో ఇరువర్గాల మధ్య వివాదం నెలకొన్నట్లు సమాచారం అందిందని నాంపల్లి తహసిల్దార్ గూగులోతు దేవసింగ్,ఎస్ఐ లింగారెడ్డి తెలిపారు.ఈమేరకు శనివారం గ్రామాన్ని సందర్శించి స్థలాన్ని పరిశీలించినట్లు చెప్పారు.ఈదమ్మ గుడి వద్ద ఉన్న రంగస్థలం పల్లె దవాఖాన నిర్మాణానికి అనుకూలమని అధికారులు భావిస్తున్నారని తెలిపారు.అయితే స్థానిక నాయకులు సోమవారం మరో స్థలాన్ని కూడా పరిశీలించాలని కోరినట్లు చెప్పారు. స్థల నిర్ణయం జరగకపోతే,ఇప్పటికే అధికారులు పరిశీలించిన గుడి వద్దే బుధవారం నుంచి పల్లె దవాఖాన పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.

# డంపింగ్ యార్డు దుర్వాసనతో దిక్కుతోచని స్థితి

## చెర్వు అన్నారం రోడ్డు వెంట ఐటిపాముల చెత్త డంపింగ్ యార్డు

**ప్రజాపక్షం/నకిరేకల్(కట్టంగూర్) :** కట్టంగూరు మండలం ఐటిపాముల గ్రామపంచాయతీ పరిధిలో సేకరించిన చెత్త చెదారం, ముఖ్యంగా ఆహార వ్యర్థ పదార్థాలను చెరువు అన్నారం రోడ్డు వెంబడి ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులో వేయడం వల్ల పరిసర ప్రాంతమంతా దుర్వాసనతో నిండిపోయింది. చెత్త నుంచి వెదజల్లే వాసనతో పాటు దోమల బెడద పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డంపింగ్ యార్డులో అధికంగా ఆహార వ్యర్థాలు వేయడం వల్ల అక్కడి నుంచి నిరంతరం దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ వాసన కారణంగా ఈ రోడ్డుపై ప్రయాణించే ప్రజలు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈరోడ్డుపై గంగాదేవిగూడెం,చెరువు అన్నారం, తేలువారి గూడెం,గార్లబాయగూడెం గ్రామాలకు చెందిన వందలాది మంది నిత్యం ప్రయాణిస్తుంటారు. అలాగే డంపింగ్ యార్డుకు సమీపంలోనే ఉన్న చెరువు అన్నారం బస్టాప్ వద్ద వేచి ఉండే ప్రయాణికులు దుర్వాసన కారణంగా అస్వస్థతకు గురవుతున్నారని చెబుతున్నారు.డంపింగ్ యార్డు పక్కనే స్మశాన వాటిక ఉండటంతో అంత్యక్రియల సమయంలో తట్టుకోలేని పరిస్థితులు నెలకొంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్మశాన వాటికకు పారి గోడ లేకపోవడం, చెట్లుచెదారాలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల ఆ ప్రాంతం పూర్తిగా అశుభ్రంగా మారిందని తెలిపారు.ఈనేపథ్యంలో స్మశాన వాటిక వద్ద పారి గోడ లేకపోవడం కారణంగా గతంలో ఒక వ్యక్తి అక్కడ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కూడా వెలుగులోకి వచ్చిందని గ్రామస్తులు గుర్తుచేశారు.ఇప్పటికైనా ఐటిపాముల గ్రామపంచాయతీ అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు స్పందించి డంపింగ్ యార్డును రోడ్డు వెంబడి నుంచి తొలగించి కొద్దిగా దూర ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే స్మశాన వాటికకు పారి గోడ నిర్మించి,చెత్తను శాస్త్రీయంగా నిర్వహించి ఆహార వ్యర్థాల వల్ల ప్రజారోగ్యానికి ముప్పు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.



# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

## ఈ నెల 9 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి

**పరజాపక్షం/యాదాద్రి :** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026/28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ హనుమంత రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజ మాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్‌సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్‌లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# వెంకేపల్లి తండాలో యువకుడి మృతి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** వెంకేపల్లి తండాలో చోటుచేసుకున్న ఓ విషాద ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం,ఈ నెల 2వ తేదీన జతవాత్ బాలాజీ తన భార్య రజితతో పాటు అదే గ్రామానికి చెందిన హతిరామ్ మధ్య అనుచిత సంబంధం ఉందని అనుమానాలు వ్యక్తమయ్యాయి.ఈ పరిస్థితుల వల్ల హతిరామ్ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.పరువు పోయిందని తాను చనిపోతున్నానని సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టింది. మరుసటి రోజు అనగా 3వ తేదీన మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య యత్నం చేశారు. విషయం గమనించిన స్థానికులు వెంటనే అతడిని రక్షించి ఆసుపత్రికి తరలించారు.అనంతరం హైదరాబాద్‌లోని లైఫ్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 7న ఉదయం 11 గంటల సమయంలో మృతి చెందినట్లు సమాచారం.ఈ ఘటనపై మృతుడి సోదరుడు సాగర్ ఫిర్యాదు మేరకు,బాలాజీ భార్య రజితతో పాటు హతిరామ్ మధ్య ఉన్న సంబంధమే తన అన్న మృతికి కారణమని పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం అధికార కాంగ్రెస్‌లోని అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి,తోట యల్లయ్య, శీలం సైదులు, శీలం సహదేవ్, తురక రాము, పల్లపు చైతన్య, రజనికాంత్, చింతకాయల వెంకన్న పాల్గొన్నారు.

## పుల్లయ్యకు ఘన నివాళులు



**ప్రజాపక్షం/మునగాల:** ఇటీవల మండల పరిధిలోని కోదండరామాపురం గ్రామానికి చెందిన బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ తండ్రి పుల్లయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాసనాయుడు శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘంజాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బిసినాయకులు పోలంపల్లి వీరేందర్‌గౌడ్, గిరిజన సంఘం నాయకులు బర్మావత్ సీతారాంసింగ్, నరేష్, సతీష్, యల్లయ్య పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారీ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రతి ఒక్కరు ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో దోమల బెడద ఎక్కువగా ఉండటంతో స్పందించిన సర్పంచ్ దోమల మందును పిచికారి చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల విపరీతంగా పెరిగిపోతుండటంతో ప్రజలకు విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నెట్ ఫలితాల్లో జికేందర్ ప్రతిభ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని పెండ్లిపాకుల గ్రామానికి చెందిన పేర్ల వెంకటయ్య కుమారుడు పేర్ల జికేందర్ ఇటీవల విడుదల అయిన జాతీయ అర్హత పరీక్ష (నెట్) ఫలితాలలో జానపద సాహిత్యం లో పిహెచ్‌డికి అర్హత సాధించి ప్రతిభ చాటాడు. ఈసందర్భంగా జికేందర్ మాట్లాడుతూ సాహిత్యం పట్ల అభిరుచితో తాను ఈ జానపద సాహిత్యంపై పిహెచ్‌డి చేయాలని అనుకుంటున్నానని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు అభ్యసించి నెట్‌కు అర్హత సాధించడంతో కుటుంబ సభ్యులు, తోటి మిత్రులు, అభిమానులు, గ్రామస్థులు జికేందర్‌ను అభినందించారు.

## ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు విస్తరణలో కృషి సఖిలే కీలకం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు విస్తరణలో కృషి సఖిలే కీలకమని డిప్యూటి ప్రాజెక్టు డైరెక్టర్ జి.నివేదిత అన్నారు. శనివారం మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ (ఎన్‌ఎంఎంఎఫ్) ప్రాజెక్టు కింద కృషి సఖీలకు నిర్వహించిన ఐదురోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ ముగింపు కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచాలని, రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి కాలుష్యానికి గురవుతుందని, ప్రకృతి వ్యవసాయం ద్వారా భూ ఆరోగ్యంతో పాటు మానవ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ శిక్షణలో పాల్గొన్న కృషి సఖీలకు సర్టిఫికెట్లను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, ఆదర్శ్, వ్యవసాయ అధికారులు మల్లారెడ్డి, భువనేశ్వరి, మహిళ రైతులు పాల్గొన్నారు.

## కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో స్వాగతోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/కోదాడ:** సీనియర్ విద్యార్థినులు జూనియర్ విద్యార్థినులకు మార్గదర్శకంగా ఉండాలని, జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థినులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అన్నారు. శనివారం కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల పల్లి గాంధీ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం విద్యార్థినులకు అన్ని రకాల సౌకర్యాలు, ఉన్నత ప్రమాణాలతో కల్పించిందన్నారు. బిటెక్ విద్యార్థినులు మొదటి సంవత్సరం నుండే ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాగార్జునరావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్‌రెడ్డి, స్రవంతి, శివాజీ, లక్ష్మణ్, సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్పర్శ కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** స్పర్శ కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని స్థానిక కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా డిప్యూటి పారామెడికల్ అధికారి ఎస్ సురేష్ మాట్లాడుతూ వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడడం అనే నినాదంతో విద్యార్థులచే ప్రత్యేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కుష్టి వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు వ్యాధి లక్షణాలను వివరించారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో నిర్వహించే కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. టిబి నోడల్‌పర్సన్ కుంభం వీరయ్య, ఇంచార్జి ఎస్ఓ విజయశ్రీ, ఏఎన్ఎం స్వాతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దు




**ప్రజాపక్షం/తుంగతుర్తి :** తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని డిమాండ్ చేస్తూ శనివారం అఖిలపక్షాల ఆధ్వర్యంలో తెలంగాణ మైనార్టీ సంక్షేమ సంఘం అసిస్టెంట్ సెక్రటరీ కయిమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తుంగతుర్తి ప్రాంతంలో సరైన వసతులు లేవనే సాకుతో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను వేరే ప్రాంతానికి తరలిస్తామంటే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే స్పందించి పాఠశాలకు నూతన ప్రభుత్వ భవనాన్ని మంజూరు చేయాలని సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మల్లెపాక సాయిబాబా, రవికుమార్, గోపగాని రమేష్, నారాయణదాసు నాగరాజు, నాగమల్లు, సాయికిరణ్, సాయికృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ పార్టీని ఓటు అడిగే నైతిక హక్కు లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. శనివారం పట్టణంలోని 10, 11, 3, 8 వార్డుల్లో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గులాబి పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణకు మేలు జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మట్టి పనికైనా తెలంగాణ పార్టీ ఉండాలన్నారు. మిత్రపక్షాల అభ్యర్థుల గెలుపు అభివృద్ధికి మలుపు అన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యాప్‌లతో సంబంధం లేకుండా యూరియా సరఫరా చేయాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఈ యాసంగి సీజన్‌లో రైతులకు సరఫరా యూరియా సరఫరా చేయకుండా రైతులను అష్టకష్టాలను పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలని, రైతుల ఇబ్బందులను చూసి ప్రభుత్వాలు సిగ్గుతో తలదించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ స్రవంతికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ యాప్‌ల పేరుతో బుకింగ్‌ల పేరుతో యూరియాను ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, పోకల ఆంజనేయులు, షేక్ నభీసాబ్, పోకల సాంబయ్య, చిల్ల ఆదినారాయణ, నరేష్, మెండే లింగయ్య, రాము పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట మున్సిపాలిటి పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 44వ వార్డులో ఆ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గునగంటి హేమా సతీష్‌ను గెలిపించాలని కోరుతూ వార్డులో ప్రచారం నిర్వహించారు. వార్డు అభివృద్ధి జరుగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, గునగంటి వంశీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గునగంటి రాములు, మన్సూర్, గునగంటి సతీష్, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే కోదాడ అభివృద్ధి



**ప్రజాపక్షం/కోదాడ:** బిఆర్ఎస్ హయాంలోనే ఆనాడు మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ద్వారానే కోదాడకు 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తే కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడను ఆదర్శంగా తీర్చిదిద్దాడని 16 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి కరీముల్లాబాబా అన్నారు. శనివారం 16వ వార్డులో ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కలిసి తనకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఓటర్లు అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే మున్సిపాలిటీ అభివృద్ధి

**ప్రజాపక్షం/కోదాడ:** కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటి సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం 25వ వార్డులో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గనుగుంట్ల మానస గురుమూర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటికర్ర శ్రీనివాస్, మాజీ డిసిసిబి డైరెక్టర్ కందరబోయిన వీరస్వామి, ఈదుల కృష్ణయ్య, కొండలు, గురుమూర్తి పాల్గొన్నారు.



## నేడు చండూరు మున్సిపాలిటీలో పల్లా వెంకట్‌రెడ్డి ప్రచారం

**ప్రజాపక్షం/చండూరు:** సిపిఐ జాతీయ కార్యదర్శి , మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆదివారం చండూరు మున్సిపాలిటీలోని 4వ వార్డులో కాంగ్రెస్ బలపర్చిన సిపిఐ అభ్యర్థి జిల్లా ధనమ్మశ్రీనివాస్‌కు మద్దతు తెలిపి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారు. నేడు ఉదయం 7గంటలకు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు అంగడిపేటలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించనున్నారని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ తెలిపారు.

## స్వపరిపాలన దినోత్సవం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని ఉట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా చక్కని వేషధారణలో తరగతి గదిలో విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.మంగ్యానాయక్ మాట్లాడుతూ విద్యార్థులు తాము పోషించిన పాత్రలు భవిష్యత్తులో తమ కలలను సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా జీవిత, విద్యాశాఖ మంత్రిగా తేజశ్రీ, కలెక్టర్‌గా శ్రీజ, సబ్ కలెక్టర్‌గా మమత, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఐశ్వర్య, మండల విద్యాశాఖ అధికారిగా రితికలు వ్యవహరించారు.

## ఆదిత్యలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని చైతన్యనగర్‌లో గల ఆదిత్య పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 140 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉన్నతాధికారులుగా పాత్రలను ధరించి సృజనాత్మకంగా వినూత్నంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకునేలా విద్యార్థులను అన్ని రంగాల్లో తర్ఫీదు అయ్యేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నకిరేకల్‌లో విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మి సాయి ఇండస్ట్రియల్, మర్రూర్ (నెల్లిబం),చందంపల్లి ఫీడర్లలో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇంచార్జ్ ఏఈ రంజిత్‌కుమార్ తెలిపారు.వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నిర్భయంగా ఓటేయండి.. ప్రలోభాలకు గురికావొద్దు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 11వ తేదీన జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో పోలీసులు భారీ కవాతు నిర్వహించారు. శనివారం ఉదయం 11 గంటలకు యాదాద్రి డీసీపీ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ బలగాలతో కలిసి అన్ని వార్డుల్లో 'రూట్ మార్చ్' నిర్వహించారు. ప్రలోభాలకు తావులేదు ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును ఎటువంటి భయభ్రాంతులకు లోనుకాకుండా, స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని కోరారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా లేదా భయపెట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసు యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ భాస్కర్, ఎస్సైలు, యాదయ్య, లక్ష్మారెడ్డి, సైదులు, రూప శ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

## లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సతో గర్భాశయ ఫైబ్రాయిడ్ తొలగింపు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మహిళల్లో అరుదుగా వచ్చే గైనకాలజీ సమస్యల్లో మలక్‌పేట యశోద ఆసుపత్రి వైజాగ్ బృందం అరుదైన శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా పూర్తి చేశారు. శనివారం పట్టణంలోని స్వాగత్ గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శస్త్ర చికిత్సకు సంబంధించి వివరాలను ప్రముఖ గైనకాలజి వైద్యులు జ్యోత్స్న వెల్లడించారు. 29 ఏండ్ల వయస్సున్న ఓ మహిళ గత మూడు నెలలుగా పొత్తి కడుపుతో బాధపడుతూ తీవ్రమైన రక్తస్రావంతో తమ యశోద సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని సంప్రదించారని అన్నారు. మొదటగా ఎంఆర్‌ఐ వైద్య పరీక్షల్లో 20 సెంటిమీటర్ల పరిమాణంలో ఉన్న భారీ పెడిక్యులేటెడ్ సబ్సిరోసన్ ఫైబ్రాయిడ్‌తోపాటు వివిధ పరిమాణాల్లో ఇంట్రామ్యూరల్ ఫైబ్రాయిడ్లు ఉన్నట్లు నిర్ధారణ అయింది. గర్భాశయ సంరక్షణ దృష్టిలో ఉంచుకొని అత్యంత చాకచక్యంగా ఆపరేషన్ చేసి విజయవంతంగా ఫైబ్రాయిడ్లను తొలగించడం జరిగిందన్నారు. అత్యంత క్లిష్టమైన వైద్య సమస్యలను సైతం విజయవంతంగా చేస్తున్న మలక్‌పేట యశోద ఆసుపత్రికి బాధిత మహిళా కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది వాసుకిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులందరు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ గణవేణి శ్రీనివాస్ అన్నారు. శనివారం కార్యాలయంలో మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం వెనుక భాగాన ఉన్న అంబేద్కర్ భవన్‌లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగులు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5గంటలలోపు తమ పోస్టల్ బ్యాలెట్లను వేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకై పట్టణంలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్నికల విధులను అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట అధికారులు బాలునాయక్, కోటయ్య, వెంకన్న, అంజయ్య, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌కు నమ్మి ఓటేస్తే మోరీలో వేసినట్లే



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజలు బిఆర్‌ఎస్‌ను నమ్మి ఓటేస్తే మోరీలో వేసినట్లేనని అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు ఓటువేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. శనివారం ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్నతోపాటు పలువురు నేతలతో కలిసి ఆయన తన వార్డులోని బలరాంతండలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉన్న తాను ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేస్తున్నానని డబ్బు సంపాదించాల్సిన అవసరం తనకు రాలేదన్నారు. అనంతరం ప్రజాయుద్ధనౌక ఏపూరి సోమన్న తన ఆటాపాట మాటలతో డాక్టర్ రామ్మూర్తి యాదవ్‌ను గెలిపిస్తే ప్రజలకు జరిగే ప్రయోజనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చంద్రునాయక్, నిమ్మల వెంకన్న, నాయకులు ధర్మ నాయక్ పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** ఒకటవ డివిజన్ కార్పొరేటర్‌గా తనను గెలిపిస్తే డివిజన్‌ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిఆర్‌ఎస్ బలపరిచిన ఒకటవ డివిజన్ కార్పొరేట్ అభ్యర్థి సూర మహేష్ అన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేట్ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని పానగల్ ఒకటవ డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొంత రేణుక శ్రీను,సూర లింగరాజు,బొంత జానీ, ఆలకుంట్ల వెంకన్న,సూర్య చంద్రశేఖర్,ఆకునూరి పురుషోత్తం, ఒర్పు శిరీష,లక్ష్మి,చిట్టిమల్ల యాదమ్మ,సింగం ధనమ్మ ఉన్నారు.



## కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలన

**ప్రజాపక్షం/యాదాద్రి :** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో భువనగిరి మండలంలో దివ్య బాల స్కూల్‌లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాల్స్ ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, త్రాగునీరు, మరుగుదొడ్లు సదుపాయాలు, విద్యుత్ సరఫరా ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, చట్టబద్ధంగా ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామలింగం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎంబిఎ పట్టభద్రుల దినోత్సవం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ పీజీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎంబీఏ పట్టభద్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టాలు విద్యార్థినీ, విద్యార్థులు స్వీకరించారు. కళాశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో కలకలలాడింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు. మేనేజ్మెంట్ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, నిర్ణయ సామర్థ్యం, నైతిక విలువలతో కూడిన వృత్తి జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిటీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు సోమ చంద్, పి.గోవర్ధన్ రెడ్డి, యూనిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత, యూనిటీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి శ్రీనివాస్, ఏవో పి.సునీత, హెచ్వోడి జి.సురేష్, ఉపాధ్యాయ బృందం వి.రాధ, సంపత్ పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



**ప్రజాపక్షం/నల్లగొండ :** నాకు ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని 36వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి పుట్ట వెంకన్న అన్నారు.కాంగ్రెస్ బలపరిచిన 36వ డివిజన్ కార్పొరేట్ అభ్యర్థి పుట్ట వెంకన్న శనివారం పట్టణంలోని 36వ డివిజన్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో వార్డు ఇన్చార్జి బత్తుల ఊ షయ్య, సూరెడ్డి సరస్వతి,అంజిరెడ్డి,వెంకటయ్య,సైదులు, రేణుక,వంగాల యాదమ్మ తదిరులున్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** పశుగణాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఇప్పలగూడెం గ్రామం లో ఉచిత పశు వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి వైద్య సేవలు అందజేశారు. దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వంటల సాహితి చేతన్,మండల వైద్యాధికారి నవజీవన్,సూపర్వైజర్ శ్రీనివాస్,పంచాయతీ సెక్రటరీ సుష్మ, గోపాల మిత్రులు కె. జానయ్య, ఎన్. బిక్షం ఏం. సైదులు, శంభలింగం, విజయసింహ,రైతులు పాల్గొన్నారు.

## యాప్ ద్వారా యూరియా కొనుగోలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : తేది 8/02/2026 నుండి రైతులు యూరియా యాప్ ద్వారా కొనుగోలు చేయాలని ఏఓ పాండురంగాచారి ఓప్రకటనలో తెలిపారు. యూరియా కొనుగోలు చేసే రైతులు యూరియా ఆప్‌లో బుక్ చేసుకున్న తర్వాత మాత్రమే యూరియా బ్యాగులు పొందగలరు యూరియా బుక్ చేసుకున్న తర్వాత సంబంధిత షాప్ వద్దకు రైతు యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, బుకింగ్ ఐడి ని తీసుకొని వెళ్ళగలరు. ఈ లింకు ద్వారా యూరియా ఆప్‌ను డౌన్లోడ్ చేసుకోగలరు.

## స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్** : పట్టణంలోని పద్మా నగర్ లో గల మిరియాల కమలమ్మ వెంకటేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠశాలలో బోధన చేశారు.హెచ్ ఎంగా బి.పావని,ఎంఈఓగా సిహెచ్ కీర్తన,డీఈవోగా జె.దిగ్విజయ్,విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా సిహెచ్ గీతాంజలి వ్యవహరించారు.35 మంది విద్యార్థులు ఉపాధ్యాయులై నారు. ఒకరోజు చక్కగా బోధ న అడ్మినిస్ట్రేషన్ చేశారు. అనంతరం చక్కగా బోధించిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి ఉష, ఉపాధ్యాయులు విజయకుమార్,అనిత,కోటేశ్వరి,సఫియా బేగం, ఖలీముద్దీన్,శంకరయ్య నరేష్ పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : ప్రజలు ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 46వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి పోలోజు మౌనిక అన్నారు. వార్డు ప్రజలు స్థానికత చూసి, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సేవకు పాటుపడుతున్న వ్యక్తులకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. మా నాన్న పోలోజు గోపయ్యచారి 1998 లో కార్గిల్ యుద్ధంలో దేశసేవకై అమరుడైనాడు ఆయన స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. మీ అమూల్యమైన ఓటు కమలం గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వేణుగోపాలుడి మాస కల్యాణం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** పట్టణంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీవారిజాల వేణుగోపాల స్వామి వారి మాస కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శనివారం ఆలయ కమిటీ చైర్మన్ దోస పాటీ ప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారి మాస కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు.



## నాణ్యమైన విద్యతోపాటు ఉన్నత ఉద్యోగ అవకాశాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : స్పందన డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ప్రముఖ కంపెనీలలో ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందేలా శిక్షణను అందిస్తున్నట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని రవి మహల్‌లో స్పందన డిగ్రీ కళాశాల సౌజన్యంతో 11 ప్రముఖ కంపెనీల ఆధ్వర్యంలో ఆ కళాశాల విద్యార్థుల కొరకు మెగా జాబ్ మేళా నిర్వహించారు. గత సంవత్సరం డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులతో పాటు ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న 350 మంది విద్యార్థులు పాల్గొనగా 78 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో డిగ్రీతోపాటు సాఫ్ట్‌స్కిల్స్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. అనంతరం ఆయా కంపెనీల ప్రతినిధులు విద్యార్థులు పెంపొందించుకోవల్సిన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు, డైరెక్టర్లు పులి అచ్యుతరావు శర్మ, వేణు, వాసుదేవరావు, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్‌ఆర్‌లు, మేనేజర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చైర్‌పర్సన్ అభ్యర్థి మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రచారం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి మొరిశెట్టి నివేదిత లక్షాది తాను పోటీచేస్తున్న 46వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆర్యవైశ్య కమ్యూనిటీకి చెందిన ఆమెను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చైర్‌పర్సన్ అభ్యర్థిగా శుక్రవారం రాత్రి అధికారికంగా ప్రకటించింది. దీంతో ఆర్యవైశ్య కమ్యూనిటీ వారు ఆమె గెలుపుతోపాటు సూర్యాపేట మున్సిపాలిటిలో ఎన్నికల బరిలోకి దిగిన ఆ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుకోసం పనిచేస్తున్నారు. గత బిఆర్ఎస్ హయాంలో ఆర్యవైశ్యులకు చైర్మన్ పీఠం ఇస్తామని చెప్పి మోసం చేసిన విషయాన్ని వాళ్ళు ఇన్ని రోజులు జీర్ణించుకోలేకపోయారు. ఆమె గెలుపు కోసం సూర్యాపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు నూకల మధుసూదన్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, దంతాల వీరయ్య, నవీన్‌లు వార్డులో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు.

## కవరేజ్‌కు వెళ్లిన జర్నలిస్టులపై దాడులు

**దుండగులను శిక్షించాలని జర్నలిస్టుల ర్యాలీ**
**డిఎస్‌పి, ఆర్డీవోలకు వినతి**



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మున్సిపాలిటి పరిధిలోని అధికార కాంగ్రెస్ పార్టీ ఓటర్లను కొనుగోలు చేసేందుకు ప్రలోభాలకు పాల్పడుతున్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని బాలాజీనగర్ లో ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఓటర్లను ప్రలోభపర్చేందుకు డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ఈ విషయం తెలిసిన ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల పేర్లు శ్రీకాంత్, నరేష్ తప్ప తాగిన కాంగ్రెస్ కార్యకర్తలు విచక్షణ రహితంగా దాడులు చేశారు. ఈ దాడులను నిరసిస్తూ కోదాడ జర్నలిస్టులు ప్రధాన రహదారిపై శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిస్తూ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోని అరెస్టు చేయాలని డిఎస్‌పికి జర్నలిస్టు సంఘాల నాయకులు వివరించారు. స్పందించిన డిఎస్‌పి దర్యాప్తు చేసి వాస్తవాలను గమనంలోకి తీసుకుని చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు హరికిషన్‌రావు, సైదా, కుదుముల సైదులు, వీరాంజనేయులు, వంగవీటి శ్రీనివాస్, శ్రీకాంత్, గణేష్, రాంబాబు, వాసు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : 30వ వార్డు ప్రజలు తనను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామా అరుణ ప్రవీణ్ అన్నారు. శనివారం పట్టణంలోని తన వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో తాను కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవం ఉందని ప్రజల సమస్యలేంటో తనకు తెలుసన్నారు. తనను గెలిపిస్తే వాటి పరిష్కారమయ్యేలా చూస్తానన్నారు. రోడ్లు, డ్రైనేజీలు బాగోలేవని, దోమల బెడద తీవ్రంగా ఉందని, వీధి దీపాలు కూడా వెలగడంలేదని తన ప్రచారంలో ప్రజలు తన దృష్టికి తెస్తున్నారన్నారు. తన భర్త నామా ప్రవీణ్ అకాల మరణంతో తాను బాధపడుతున్నా మరోమారు ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చానన్నారు. నాయకులు దొంతిరెడ్డి సైదిరెడ్డి, నామా సైదులు, పాలకుర్తి వెంకటేష్, నరెడ్ల సోమయ్య పాల్గొన్నారు.



## శ్రీకాంత్ రెడ్డికి నివాళులు

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన మేకల శ్రీకాంత్‌రెడ్డి గత కొన్ని రోజుల క్రితం మరణించడం బాధకరం అని దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ అన్నారు. శనివారం శ్రీకాంత్‌రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి విజేందర్‌రెడ్డి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శివన్నగూడ అభివృద్ధే నా లక్ష్యం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** శివన్నగూడ గ్రామంలో సర్పంచ్ రాపోల్ యాదగిరి బాధ్యతలు స్వీకరించిన రెండు నెలల్లోనే పలు కీలక అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ బస్టాప్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణం ప్రారంభం కాగా,గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి నర్సిరెడ్డిగూడెం రోడ్డు మర్రి చెట్టు వరకు సీసీ రోడ్లు పూర్తయ్యాయి. భవిష్యత్తులో గ్రామంలో మట్టి రోడ్లు లేకుండా పూర్తిగా సీసీ రోడ్లతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు మంజూరు చేసేందుకు గ్రామస్థాయి సర్వే నిర్వహిస్తామని తెలిపారు.

## జోరుగా కొండపల్లి ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం/సూర్యాపేట** : సూర్యాపేట పట్టణంలోని 31వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన కొండపల్లి సాగర్ రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా చేస్తున్నారు. ఎన్నికల ప్రచార సమయం తక్కువగా ఉండడంతో గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతూ ముందుకు సాగుతున్నారు.

## స్వతంత్ర అభ్యర్థి అనంతరెడ్డి ప్రచారం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గంట్ల అనంత రెడ్డి విస్తృత ఎన్నికల ప్రచారంతో ముందంజలో కొనసాగుతున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 36వ డివిజన్ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కట్టుబడి పనిచేస్తానని,తాను ప్రకటించిన మేనిఫెస్టో హామీలను కచ్చితంగా అమలు చేస్తానని తెలిపారు. ఈప్రచార కార్యక్రమంలో గంట్ల పద్మ,యాట సునీత,మాధవి, అనూష, రజిత,హేమలత,ఎలిజాల శంకర్,సాయి చరణ్,లవ కుమార్, పర్వత రెడ్డి తదితరులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే సమస్యలు పరిష్కారం



**ప్రజాపక్షం/కోదాడ:** బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీం అన్నారు. బుధవారం 26వ వార్డులో అభ్యర్థి సువర్ణదేవిని గెలిపించాలంటే అవార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యర్థిని సువర్ణదేవి విద్యావంతురాలని వార్డు ప్రజలందరికి అందుబాటులో ఉంటూ సేవలందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పిట్టల భాగ్యమ్మ, అబ్బు, శ్రీకాంత్, మజహర్, షకిల్, సదాం పాల్గొన్నారు.

## కాంట్రాక్టు మీద ఉన్న ధ్యాస నియోజకవర్గం అభివృద్ధిపై ఏదీ?



**ప్రజాపక్షం/చండూరు:** కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కంట్రాక్టు మాద ఉన్న ద్యాస మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిపై లేదని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా శనివారం కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చండూరు మున్సిపాలిటీలోని 1,2,7,8 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ , 1వ వార్డు అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ , 2వ వార్డు అభ్యర్థి అన్నెపర్తి శేఖర్ , 7వ వార్డు అభ్యర్థి తాడిశెట్టి నందిని సంతోష్, 8వ వార్డు అభ్యర్థి గండూరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూతం విమల స్మారక కథా సాహితీ పురస్కార ప్రదానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ సాహితి,భూతం విమల స్మారక సాహితి సంస్థల ఆధ్వర్యంలో భూతం విమల స్మారక కథా సాహితీ పురస్కారం2026 ప్రదానోత్సవం ఈ నెల 8వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకుపట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు అవార్డు చైర్మన్,కవి,రచయిత భూతం ముత్యాలు తెలిపారు.ఈ సాహితీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వాగ్గేయకారుడు డాక్టర్ గోరటి వెంకన్న హాజరుకానున్నట్లు తెలియజే శారు. సాహిత్యాభిమానులు,కవులు,రచయితలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పంచాయతీ భవన నిర్మాణాన్ని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూనె గూడెం గ్రామం లోని గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాన్ని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని, గ్రామ పంచాయతీకి సహకరించకపోవడం, పంచాయతీ సభ్యులుగా ఉంటూ అభివృద్ధికి ఆటంకం కలిగించడం సరికాదని గ్రామ సర్పంచ్ మధ్యపురం కొండమ్మ పరుశరాములు అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో స్మశాన వాటికి నిర్మానం చేసింది చెరువు శికంలోనే అని ఆమె గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ అండెం ప్రశాంత్‌రెడ్డి, కనకారెడ్డి, లక్ష్మారెడ్డి, సత్తయ్య, రాజశేఖర్‌రెడ్డి, కిష్టయ్య, మహేష్ తదితరులు ఉన్నారు.

## సుభాష్‌కు ఘన నివాళి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** పట్టణంలోని 6వ వార్డు చెందిన పురం సుభాష్ అనారోగ్యం కారణంగా మృతి చెందడం తో ఆయన మృత దేహానికి గ్రామ పంచాయతీ 6వ మెంబర్ బకరం జనార్ధన్ పులామాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గం యువ నాయకుడు వడ్డేపల్లి నాగరాజు,పెద్ద మాల మాదాసు నరేష్ ,ఈసం మల్లయ్య,యాదగిరి, పెద్ద నరసింహ ఉన్నారు.



# పద్మశాలీల మద్దతు కాంగ్రెస్ పార్టీకే



**ప్రజాపక్షం/హాలియా:** హాలియా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరికీ పద్మశాలీల మద్దతు ఉంటుందని డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత అన్నారు.పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో శనివారం హాలియాలోని చైతన్య ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈసందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కుకుడాల ఆంజనేయులు ఈసమావేశానికి అధ్యక్షత వహించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు ఉన్న కైలాష్ నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పద్మశాలి సంఘం నుండి హాలియాలోని తొమ్మిదవ వార్డు అభ్యర్థి చెరుపల్లి ముత్యాలకు అవకాశం కల్పించారని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ హాలియా ఏర్పడ్డప్పటినుంచి పట్టణ అభివృద్ధిలో అన్ని రకాలుగా పద్మశాలీలు ముందు ఉంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ కొండేటి మల్లయ్య, హాలియా పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,కాకునూరి నారాయణ గౌడ్,బాలకృష్ణ, గడ్డం రమణయ్య,నామని సుధాకర్,కొంగరి రమణయ్య,కొంగరి శ్రీను,గద్దె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటలు కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూనెగూడెం గ్రామ పరిధిలోని ఊరకుంట కట్టను ధ్వంసం చేసిన వారిపై వాల్టా చట్టం 2002 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ తూనం రమేష్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నూనెగూడెం గ్రామ పంచాయతీ ముందు కుంట కట్టను ధ్వంసం చేయడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామ ప్రజలు ధర్నా నిర్వహించారు. గుత్తేదారు గత పదిహేను రోజులుగా సర్వే నెంబర్ 390లోని కుంట కట్టను ఆనవాళ్లు లేకుండా ధ్వంసం చేసి పిల్లర్ గుంతలు తీసి గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు. ఇట్టి విషయాన్ని మండల రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, జిల్లా కలెక్టర్‌లకు ఫిర్యాదు చేసినప్పటికి పనులు నిలిపివేయడం లేదని అన్నారు. నిర్మాణం పనులు ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలతో పాటు న్యాయ పోరాటానికి వెనుకాడమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు సతీష్, మల్లేష్, నాగరాజు, నరేష్, సాయి, శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, యాదగిరి, యాదగిరయ్య పాల్గొన్నారు.

# మహిళా చట్టాల అమలుకోసం ఉద్యమించాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మహిళల రక్షణ కోసం రూపొందించిన చట్టాలు కాగితాలకేపరిమితమవుతున్నాయని,వాటిఅమలుకోసం మహిళలు దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనసూయ అన్నారు.నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో జిల్లా అధ్యక్షురాలు బూరుగు లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలు పోరాడి సాధించుకున్న చట్టాలు అమలుకాకపోవడానికి పాలకులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పితృస్వామిక భావజాలంతో నడిచే ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్,న్యాయవ్యవస్థలు పేద మహిళ




లకు న్యాయం అందకుండాఅడ్డుపడుతున్నాయని విమర్శించారు. ఈసమావేశంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరుఉపేంద్ర,ఉపాధ్యక్షురాలు సిలువేరు సునీత,మాగీ చైతన్య, మామిడోజు నాగలక్ష్మి, ఎస్కే జాయిదా, గుగ్గిళ్ల భద్రమ్మ,లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం నేల ఆరోగ్య కార్డులు పంపిణీ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని దత్తాయిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టబడిన ప్రకృతి వ్యవసాయం కార్యక్రమంలో భాగంగా 125 రైతుల నేల ఆరోగ్య కార్డులు పంపిణి చేశారు. ఈ ప్రకృతి వ్యవసాయం కార్యక్రమంలో 125 రైతుల పొలాల నుండి మట్టి నమూనాలు తీసి వాటిని రాజేంద్ర నగర్ మట్టి పరీక్షల ల్యాబుకు పంపించడం జరిగిందని, ల్యాబులో వాటి పరీక్షలు జరిపిన వారికి నేల ఆరోగ్య కార్డులు ఉత్పత్తి చేయబడినదని తెలిపారు. ఈ నేల ఆరోగ్య కార్డులో రైతు పొలంలో ఉన్న భూసారం ఫలితాలు, పోషకాలు పరిమాణం తక్కువ, ఎక్కువ తెలుస్తుందన్నారు. ఈ కార్డులో ఉన్న ఫలితాలను బట్టి రైతు ఎంత ఎరువులు వేసుకోవాలో తెలుస్తుందని, పంటకు ఉపయోగ పడుతుందో తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జిట్ట బాలకిషన్, వార్డ్ సభ్యులు, రైతులు, ఏఈఓ జెస్సి, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా భక్తాంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** తొండల్‌వాయి గ్రామంలో భక్తాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ సాగి శైలేంద్ర కుమార్ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణోత్తముల చేత ఉదయము గణపతి పూజతో మొదలై సహస్ర మోదక యజ్ఞం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు అనంతరము అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులంతా స్వీకరించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ చింత ప్రత్యూష శరత్ కుమార్,కర్నాటి గోవర్ధన్,సంఘం పాండు,ముద్దం నరసింహ గౌడ్, కోమటి మధుసూదన్,సంఘం వెంకటేశ్వర్లు, కుర్రే సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఎలుక కవితా మహేష్,చింత ఇస్తారి, చింత వెంకన్న,మేకల అంజయ్య,బింగి సందీప్,శిరీషాల సైదులు, దాసరి సత్యనారాయణ,చిలుకూరి వెంకన్న గౌడ్,రెడ్డిపల్లి మహేష్, బాసవాడ శేఖర్,బద్దం అశోక్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మున్సిపాలిటిపరిధి లోని 28 వార్డులలో జరిగే ఎన్నికలలో పోటీ చేయనున్న అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మున్సిపాలిటికి జరగబోయే ఎన్నికలనుద్దేశించి పోటీ చేస్తున్నటువంటి అభ్యర్థులు అందరిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ నెల 11వతేదీన మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అందరు తనవంతుగా కృషి చేస్తూ ఉండాలని, ఎన్నికలు ముగిసేంతవరకు ఎవరైనా సరే ఎటువంటి నేరాలకు పాల్పడవద్దనే ఉద్దేశ్యంతో హుజూర్‌నగర్ తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. అలాగే పట్టణంలోని ప్రధాన వీధులలో హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బందితో కలిసి పోలీస్‌మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బండిమోహన్, ఎఎస్ఐ బలరాంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం పట్ల అవగాహన

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలనీ పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు సురుపంగ శివలింగం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ & కాలేజీలో రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగ గత నవంబర్ 26 తేదీన నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతుల ప్రదానోత్సవం చేశారు. మాత రమాభాయి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు సమర్పించిన అనంతరం రాజ్యాంగ పీఠికను చదివి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్స్ పల్ తీగుల్ల జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ సెంటర్ నిర్వహకులు దోడ్డి యాదగిరి, సిలువేరు జైపాల్, బానోతు బాస్కర్, ఉపాధ్యాయనిలు జి.స్వాతి, ఎం.స్వాతి, రిజ్వానా, వెన్నెల, మౌనిక, మమత, ఉషా, జ్యోతి, విద్యార్థినులు పాల్గొన్నారు

